PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

సోమవారం 26-10-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :145 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్

"మన్ కీ బాత్"కి 12 ఏళ్లు..

ప్రధాని మోడీ భావోద్వేగ వ్యాఖ్యలు

- ప్రధాని మోదీ నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్‌కు 12 ఏళ్లు
- 2014 అక్టోబర్ 3న విజయదశమి సందర్భంగా తొలి ఎపిసోడ్ ప్రసారం
- మన్ కీ బాత్‌ను స్ఫూర్తిదాయకమైన యాత్రగా అభివర్ణించిన ప్రధాని



ప్రధాని నరేంద్ర మోదీ ప్రతీ నెల నిర్వహించే రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్" 12 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ ప్రయాణం స్ఫూర్తిదాయకం మోడీ అభివర్ణించారు. దేశంలోని సామాన్య ప్రజలు చేస్తున్న అసాధారణ సేవలను గుర్తించి, వారి కృషిని దేశ ప్రజలకు పరిచయం చేయడానికి ఈ కార్యక్రమం గొప్ప అవకాశంగా నిలిచిందని అన్నారు. ఇన్నేళ్లుగా తనకు ఆప్యాయత, ఆదరణ చూపిన శ్రోతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ 25న మన్ కీ బాత్ 139 వ ఎపిసోడ్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమం 2014, అక్టోబర్ 3న విజయదశమి సందర్భంగా ప్రారంభమైంది.

జర్మనీ సంస్థలకు వ్యూహాత్మక కేంద్రంగా భారత్



2లో..

- జర్మనీ కంపెనీలకు వ్యూహాత్మక కేంద్రంగా భారత్: మంత్రి పీయూష్ గోయల్
- 2-5 ఏళ్లలో భారత్‌లో కార్యకలాపాలు మూడింతలు చేయనున్న జర్మన్ సంస్థలు
- భారత్-ఐరోపా కూటమి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ముమ్మర చర్చలు

తుపాను ముప్పు..

రానున్న ఐదు రోజులు అప్రమత్తంగా ఉండాలి

ఏపీ హోంమంత్రి అనిత

అర్నబ్ తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఏపీ హోంమంత్రి అనిత ఆదేశించారు. రానున్న ఐదు రోజులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం నుంచి విస్తారంగా.. మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం బాపట్ల-విశాఖ తీరాల మధ్య తుపాను తీరం దాటే సూచనలు ఉన్నాయని..



2లో..

తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై కీలక భేటీ..

ముంబైకి సీఎం రేవంత్ రెడ్డి



తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై చర్చించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర పర్యటనకు బయలుదేరనున్నారు. ఆదివారం రాత్రి 7 గంటలకు హైదరాబాద్ నుంచి ముంబైకి వెళ్లనున్న సీఎం.. అక్కడే రాత్రి బస చేయనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు ముంబైలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సమావేశం కానుంది. ఈ భేటీలో ప్రధానంగా తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించనున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన కీలక అంశాలపై ఇరు రాష్ట్రాల మధ్య చర్చలు జరగనున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

నీటి వృథాపై రూ.5 వేల జరిమానా.. జీడబ్ల్యూఎంసీ కీలక నిర్ణయం

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నీటి ఎద్దడి ఏర్పడుతున్న నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. నీటి వృథాపై భారీగా జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.



భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోంది



భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. అమెరికాలోనూ అయ్యప్ప భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని పత్రికల్లో కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈరోజు (ఆదివారం) సిద్దిపేటలో ఘనంగా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. కొండ మల్లయ్య గార్డెన్‌లో బీజేపీ సీనియర్ నేత దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.

గోదావరిలో నీళ్లు ఖతం.. మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

- గోదావరిలో 3 టీఎంసీల నీటి నిల్వకు ప్రయత్నం
- ఎల్ నినోతో వర్షాభావ పరిస్థితులు పెరిగే అవకాశం
- పలు జిల్లాలకు తాగునీటి సరఫరాపై ముందస్తు చర్యలు
- రైతులు తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి



2లో..

తీవ్ర వాయుగుండంగా మారిన 'అర్నబ్'



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం స్థిరంగా కదులుతోంది. ప్రస్తుతం విశాఖకు 880 కి.మీ, కాకినాడకు 980 కి.మీ, మచిలీపట్నానికి 1,080 కి.మీ, బాపట్లకు 1,150 కి.మీ దూరంలో ఇది కేంద్రీకృతమైంది. గంటకు 5 కి.మీ వేగంతో ముందుకు కదులుతోందని వాతావరణశాఖ తెలిపింది. తీవ్ర వాయుగుండం.. సోమవారానికి తుపానుగా బలపడుతుందని వెల్లడించింది.

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
26-10-2026

సంపాదకీయం

వివేచన మేల్కొంది.. నిరసన రగుల్కొంది

స్వేచ్ఛ కోల్పోయినా, తగ్గిపోయినా మనిషి మనుగడ వర్ధిల్లుతుందా? అసాధ్యం. ఆహార ఇంధనాలు కొరవడినప్పుడు మనిషి జీవితంలో సుఖ సంతోషాలు కొరవడుతాయి. ఇటువంటి దుర్భర పరిస్థితులలో ఏం చేస్తారు? నిరసన తెలుపుతారు. తిరుగుబాటు చేస్తారు. ఇప్పుడు పలుదేశాలలో ప్రజలు ముఖ్యంగా యువజనులు పెద్దఎత్తున అదే చేస్తున్నారు. ఫ్రాన్స్, అల్బేనియా, బెల్జియం, బ్రెజిల్, చిలీ, ఇటలీ, మొరాకో, పోర్చుగల్.. అన్నట్టు మన భారత్‌లోనూ యువత ఉగ్రతాండవం చేస్తోంది. ఈ పరిస్థితులకు ప్రభుత్వాలదే బాధ్యత అని నిందిస్తున్నారు. సంక్షోభాన్ని ఉపశమింపజేసేందుకు గానీ, అపసవ్య పరిస్థితులను సరిదిద్దేందుకు గానీ ప్రభుత్వాలు చేయవలసినది చేయడం లేదని దేశ దేశాల జనులు భావిస్తున్నారు. కొన్ని యూరోపియన్ దేశాలలో అయితే నిరసనలు హింసాత్మకంగా పరిణమించాయి.

ఆహార ధరలు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని హరించివేస్తున్నాయని, ఇంధన వ్యయాలు భరించలేని విధంగా ఉన్నాయని అమెరికాలో ప్రజాకోటి అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలే ఇందుకు కారణమని అమెరికన్లు నిందిస్తున్నారు. ఫ్రాన్స్‌లో విద్యార్థులు వీధుల్లో చెలరేగిపోతున్నారు. పాఠశాలల్లో సదుపాయాలు లోపించడం, ఉపాధ్యాయుల కొరతతో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయన్న ఆందోళనతోనే ఫ్రెంచ్ విద్యార్థి లోకం అట్టుడికిపోతోంది. ఈ పరిస్థితికి కారకుడు అధ్యక్షుడు మేక్రాన్ అన్నదే ప్రతి ఫ్రెంచ్ పౌరుడి మాట. వెలకట్టలేని బంగారు మాగాణాలను అమెరికా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారు అన్నది అల్బేనియాలో ప్రజాఫిర్యాదు. ప్రధానమంత్రి ఎడి రామ ఇందుకు బాధ్యుడని అల్బేనియన్ల ఆరోపణ. 'ఆహారాన్ని సమకూర్చుకోగలిగినప్పుడే, నాణ్యమైన విద్యను పొందగలిగినప్పుడే, నా పరిసరాల పచ్చదనాన్ని కాపాడుకోగలిగినప్పుడే నేను స్వేచ్ఛాయుత జీవిని' అన్న ప్రజల వివేకశీల వివేచనలో భాగమే ప్రస్తుతం దేశదేశాలను కుదిపేస్తున్న నిరసన పోరాటాలు. గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం గుర్తుందా? ఉప్పుపై పన్నుకు వ్యతిరేకంగా ఆయన నిర్వహించిన నిరసన లాంటివే ప్రస్తుత నిరసనోద్యమాలు. నిజమే, ఉప్పుపై పన్ను ఒక వ్యక్తి స్వేచ్ఛను తగ్గించదు. అయితే వలస పాలకులు విధించిన ఉప్పు పన్ను మహాత్మాగాంధీ స్వేచ్ఛా దార్శనికతకు అసంగతమైనది. ఆ పన్ను విధించడంలో వలస పాలకుల ఆలోచనను ఆయన అసహ్యించుకున్నారు, ప్రజలను చైతన్యపరిచారు.

సార్వభౌమిక ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రతి పౌరుడి అమూల్యమైన హక్కు. అది ప్రజాస్వామిక నైతికత. మనది ప్రజాస్వామ్య దేశం. మరి ఓటర్ జాబితాల నుంచి 13,30,00,000 (26 రాష్ట్రాలలోని మొత్తం వయోజనులలో 14శాతం) పేర్లను తొలగిస్తే నిరసన ప్రజ్వరిల్లదని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఎలా విశ్వసించింది? ఈ సర్కారు అంత మందబుద్ధిగలదని నేను నమ్మలేకపోతున్నాను. ఒక 'ప్రక్రియ'ను అనుసరించి ఓటర్ జాబితాల నుంచి ఆ పేర్లను తొలగించినట్టు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) వెల్లడించింది. ఆ 'ఒక ప్రక్రియ' న్యాయవిహిత ప్రక్రియ కాదు. చట్టబద్ధంకాని చర్యకు పాల్పడినట్లు ఈసీఐ అంగీకరించింది. తొలగించిన ఓటర్ల పేర్లను జాబితాలలో తిరిగి చేర్చేందుకు ఎన్నికల సంఘం ఇప్పుడు 'ప్రత్యేక శిబిరాల'ను నిర్వహిస్తోంది.

26 రాష్ట్రాలలో మూడు దశలుగా సర్ ప్రక్రియను అమలుపరిచారు. మొదటి దశలో ఒక రాష్ట్రంలోను, రెండో దశలో 9 రాష్ట్రాలలోను, మూడో దశలో 16 రాష్ట్రాలలోను అమలుపరిచారు. ఆయా రాష్ట్రాలలో వయోజన జనాభా-- మొదటి దశ ఏకైక రాష్ట్రంలో 8.21 కోట్లు, రెండో దశ 9 రాష్ట్రాలలో 51.60 కోట్లు, మూడోదశ 16 రాష్ట్రాలలో 35.50 కోట్లు. ఓటర్ జాబితాల నుంచి తొలగించిన పేర్లు-- మొదటి దశలో 0.65 కోట్లు, రెండో దశలో 6.50 కోట్లు, మూడో దశలో 6.15 కోట్లు. మొత్తం తొలగింపులు (మృతులతో సహా) 13.30 కోట్లు. మొత్తం వయోజన జనాభాలో తొలగింపుల శాతం-- మొదటి దశలో 7.92శాతం, రెండో దశలో 12.6 శాతం, మూడో దశలో 17.18శాతం. మూడు దశలలో తొలగింపుల సగటు 14 శాతం.

ఓటర్ జాబితాలను రూపొందించడం వ్యయ ప్రయాసలతో కూడిన పని. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ అమలుకు ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు? ఓటర్ల నమోదును మళ్లీ చేపట్టేందుకు చేస్తున్న వ్యయమెంత? ఆ వ్యయభారాన్ని ఎవరిపై మోపుతారు? పన్నుల రూపేణా ప్రజలపైనే కదా. అనేక సహేతుక కారణాలతో సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈసీఐకి సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. నోటీసు అందిన మరుసటి రోజే ఈసీఐ తన విధానాన్ని మార్చుకున్నది. రివాజు అయిన స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్)కు మళ్లింది. ఇదే నేను పైన ప్రస్తావించిన ఈసీఐ 'ఒప్పుకోలు'. పశ్చిమబెంగాల్‌లో మాత్రమే జాబితాల నుంచి పేర్ల తొలగింపునకు బాధితులయిన ఓటర్లు అప్పీల్ చేసుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఆ మేరకు దాఖలయిన 22,00,000 అప్పీళ్లలో దాదాపు 1,26,000ను ఆరునెలల్లో పరిష్కరించారు. 91--93శాతం అప్పీళ్లను అనుమతించారు. ఆ అప్పీలుదారుల పేర్లను ఓటర్ జాబితాలలో చేర్చాలని ఆదేశించారు. అయితే ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలలో వారు ఓటు వేయలేకపోయారు. ఇతర రాష్ట్రాలలో పేర్ల తొలగింపునకు గురైన ఓటర్లకు అప్పీల్ చేసుకునేందుకు అనుమతి లేదు. వారి పేర్లు ఓటర్ జాబితాలలో తిరిగి చేర్చేంతవరకు ఏ ఎన్నికల్లోను ఓటు వేసేందుకు అర్హులుకారు. సర్ బాధిత ఓటర్ల పునఃనమోదు అనేది ఈసీఐ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంది. సర్‌పై నిరసన సాధారణ నిరసన కాదు. స్వేచ్ఛ కోసం, ఓటుహక్కు కోసం పోరాటమది.

ఇప్పుడు ప్రజలు చేస్తున్న మరో పోరాటాన్ని చూద్దాం. అది ఆహారం కోసం ప్రజ్వరిల్లుతున్న పోరు. ఆహార ధరలు మిన్నంటుతున్నాయి. సామాన్య కుటుంబాలు భరించలేని ధరలవి. 80 కోట్ల మంది ప్రజలకు ప్రభుత్వం నెలనెలా ఐదు కిలోల ఆహారధాన్యాలను ఉచితంగా పంపిణీ చేస్తోంది. అయితే అంతర్గత వలసదారులు అయిన కోట్లాది శ్రామికులకు ఆ సదుపాయం లభించడం లేదు. ఆహార ధరలు పెరిగిపోతుండగా అనియత/ దినసరి శ్రామికుల నిజవేతనాలు స్తంభించిపోయాయి లేదా తగ్గిపోతున్నాయి. దేశ శ్రామికశక్తిలో వీరు 20శాతంగా ఉన్నారన్నది వాస్తవం. ఇంతమంది కష్ట జీవుల జీవనయాతనలు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పనవసరం లేదు.రగులుతున్న మరో పోరు చౌక ఇంధనం కోసం. పెట్రోలు, డీజిల్, విద్యుత్, గ్యాస్, కిరోసిన్, వంట చెరకు ధరలు పెరిగిపోతున్నాయి. బస్సు, రైలు, విమాన ప్రయాణాలు ప్రియమైపోతున్నాయి. టోకు ధరల సూచీ 11.39శాతంగాను, వినియోగవస్తువుల ధరల సూచీ 5.54శాతంగాను ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం 7.74 శాతం. యుద్ధాలు, ట్రంప్ సుంకాలు మొదలైన బాహ్య కారణాలు ధరల పెరుగుదలకు ఆజ్యం పోస్తున్నాయి. ఈ పరిస్థితికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. 2009--11లో, ఆ తరువాత 2013--14లో ధరల పెరుగుదలకు యూపీఏ ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని భారతీయ జనతా పార్టీ గొంతుచించుకున్నది.

ఈ నిరసన పోరాటాలు అణచివేతకు గురైన లేదా లేకుండా పోయిన హక్కుల కోసం కూడా కొనసాగుతాయి. పాలనా వ్యవస్థ మార్పు (రెజీమ్ చేంజ్) అనేది ఒక అవమానకరమైన అర్థాన్ని సంతరించుకున్నది. 'ప్రభుత్వం మార్పు'గా దానిని అర్థం చేసుకోవాలి. ఒక ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించేసేందుకు శాంతియుతంగా నిరసనలు నిర్వహించడంలో ప్రతిపక్షాలు, పౌర సమాజ సంఘాలకు హక్కు ఉంది. ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం, దాని అవినీతిని బహిర్గతం చేయడం, అధికారం నుంచి దించేయడం అనేవి ప్రతిపక్షాల విధ్యుక్త ధర్మమని లోక్‌సభలో హరివిష్ణు కామత్ 1964 డిసెంబర్ 1న, ప్రణబ్ ముఖర్జీ 2016 నవంబర్ 19న ఉద్ఘాటించారు. ఇండియా కూటమికి, కాక్రోచ్ జనతా పార్టీకి, విద్యార్థి సంఘం ఏఐఎస్ఏకు, ఇతరులకు ఇప్పుడు ఈ హక్కును ఎందుకు నిరాకరిస్తున్నారు?

తుపాను ముప్పు.. రానున్న ఐదు రోజులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి అనిత

మొదటిపేజీ తరువాయి

అమరావతి: అర్నబ్ తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఏపీ హోంమంత్రి అనిత ఆదేశించారు. రానున్న ఐదు రోజులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం నుంచి విస్తారంగా.. మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం బాపట్ల-విశాఖ తీరాల మధ్య తుపాను తీరం దాటే సూచనలు ఉన్నాయని.. ఆ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని చెప్పారు.

ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, బీచ్‌లలోకి పర్యాటకులను అనుమతించవద్దన్నారు. భారీ అలలు ఎగసిపడే ప్రాంతాల్లో సెల్ఫీలు తీసుకోవడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతులు, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని.. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, వ్యాప్తి చేయవద్దని సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజీఎస్ జారీ చేసే అధికారిక హెచ్చరికలను పాటించాలని మంత్రి అనిత కోరారు.

గోదావరిలో నీళ్లు ఖతం.. మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారే అవకాశం ఉందని, గోదావరి నీటి లభ్యత తగ్గకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. గోదావరిలో నీరు అంచనాలకు మించి వేగంగా తగ్గుతోందని, అందుబాటులో ఉన్న నీటిని సాధ్యమైనంత ఎక్కువగా నిల్వ చేసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులకు తెలిపారు. రైతులు కూడా నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

గోదావరిలో 3 టీఎంసీల నీటి నిల్వకు ప్రయత్నం

గోదావరిలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వీలైనంత వరకు 3 టీఎంసీల నీటిని నిల్వ చేసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. అవసరమైతే మరో అర మీటరు మేర నీటి నిల్వ స్థాయిని పెంచి, గోదావరిలోనే నీటిని భద్రపరిచే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. భవిష్యత్తులో నీటి కొరత తీవ్రం కాకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

పలు జిల్లాలకు గోదావరి నీరు

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు సూర్యాపేట, వరంగల్ జిల్లాలకు కూడా మిషన్ భగీరథ ద్వారా గోదావరి నీటిని అందించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తుమ్మల వెల్లడించారు. నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఎల్ నినోతో వాతావరణ మార్పుల ముప్పు

ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉందని, దీని కారణంగా వేడిగాలులు, వర్షాభావ పరిస్థితులు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణ భారతదేశంపైనా ఈ ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. వాతావరణంలో అసమతుల్యత వ్యవసాయ రంగంతో పాటు ప్రజల ఆరోగ్యం, పశుపక్ష్యాదులపై కూడా ప్రతికూల ప్రభావం చూపవచ్చన్నారు. భవిష్యత్తులో బ్రహ్మ వంటి ప్రాంతాల్లోనూ నీటి లభ్యతకు సంబంధించి తీవ్రమైన పరిస్థితులు ఎదురయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.

రైతులు పంటల ఎంపికలో జాగ్రత్త

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోంది: ఎంపీ రఘునందన్

మొదటిపేజీ తరువాయి

భారతదేశం అంటేనే గొప్ప సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అందరూ ఒక్కచోట చేరడం సంతోషకరమని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా టైర్-2 నగరాల్లోనూ అలయ్ బలయ్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా కలిసి మెలిసి ఉండటమే అలయ్ బలయ్ స్ఫూర్తి అని చెప్పారు. ఇస్లామిక్ దేశాలైన గల్ఫ్ దేశాల్లోనూ బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు దేశాలు మారినా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అభిమానం తగ్గడం లేదని ఎంపీ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ సంస్కృతి విస్తరిస్తుండటం మనకు గర్వకారణమని అన్నారు. కుల, మత భేదాలు పక్కనపెట్టి ప్రజల మధ్య ఆత్మీయతను పెంచే కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

"మన్ కీ బాత్"కి 12 ఏళ్లు.. ప్రధాని మోడీ భావోద్వేగ వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ ప్రతీ నెల నిర్వహించే రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్" 12 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ ప్రయాణం స్ఫూర్తిదాయకం మోడీ అభివర్ణించారు. దేశంలోని సామాన్య ప్రజలు చేస్తున్న అసాధారణ సేవలను గుర్తించి, వారి కృషిని దేశ ప్రజలకు పరిచయం చేయడానికి ఈ కార్యక్రమం గొప్ప అవకాశంగా నిలిచిందని అన్నారు. ఇన్నేళ్లుగా తనకు ఆప్యాయత, ఆదరణ చూపిన శ్రోతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ 25న మన్ కీ బాత్ 139 వ ఎపిసోడ్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమం 2014, అక్టోబర్ 3న విజయదశమి సందర్భంగా ప్రారంభమైంది. ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు చేరువైంది.

తాజా మన్ కీబాత్ ఎపిసోడ్‌లో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా దేశ ప్రజల కృషిని దగ్గరగా తెలుసుకునే అవకాశం ఏర్పడిందని అన్నారు. తనకు మన్ కీ బాత్ అనేది ప్రజలకు సేవ చేసుకునే తీర్థయాత్రతో సమానమని వివరించారు. సమాజం, దేశం కోసం నిస్వార్థంగా పనిచేసే వ్యక్తులే నిజమైన తీర్థక్షేత్రాల వంటి వారని వ్యాఖ్యానించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎంతోమంది అసాధారణమైన పనులు చేస్తున్నప్పటికీ, వారి సేవలు తరచుగా సమాజం దృష్టికి రావడం లేదని అన్నారు. అలాంటి వ్యక్తుల స్ఫూర్తిదాయక కథనాలను మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజల ముందుకు తీసుకురాగలుగుతున్నామని అన్నారు. దేశ ప్రజల కష్టపడి పనిచేసే తత్వం, ధైర్యం, నిబద్ధత, అంకితభావం, సేవాస్ఫూర్తిని గౌరవించడానికి మన్ కీ బాత్ వేదికగా నిలుస్తోందని మోదీ చెప్పారు. గత 12 ఏళ్లుగా శ్రోతలు చూపిస్తున్న ప్రేమ, అప్యాయత తనకు వెలకట్టలేని సంపద అని మోడీ అన్నారు.

తుపాను ముప్పును సమర్థంగా ఎదుర్కొందాం: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: అర్నబ్ తుపాను ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ నెల 28న బాపట్ల- విశాఖ మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉండటంతో ముందస్తు సన్నద్ధతపై సీఎం సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, జిల్లా కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులు, వ్యవసాయం, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్య ఆరోగ్య, పౌరసరఫరాలు, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమీక్షలో ఎఓప్రమాదకర ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించడం, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. సహాయక చర్యల కోసం 10 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచారు. ఈనెల 26న ఉదయానికి తుపానుగా, అదే రోజు రాత్రికి తీవ్ర తుపానుగా, 27న అతి తీవ్ర తుపానుగా అర్నబ్ బలపడే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం విశాఖపట్నానికి తూర్పు ఆగ్నేయంగా సుమారు 850 కిలోమీటర్లు, కాకినాడకు 930 కిలోమీటర్ల దూరంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతోంది. కోనసీమ-యానాం-కాకినాడ తీర ప్రాంతంలో తీరం దాటే అవకాశాలనూ పరిశీలిస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా.. కొన్ని సందర్భాల్లో వాటి వేగం 140 కిలోమీటర్లకు చేరవచ్చని హెచ్చరిస్తున్నారు. ఈనెల 27న ఉదయం నుంచే తీర ప్రాంతాల్లో గాలుల తీవ్రత పెరిగే సూచనలున్నాయని అధికారులు సీఎంకు వివరించారు.

జర్మనీ సంస్థలకు వ్యూహాత్మక కేంద్రంగా భారత్

మొదటిపేజీ తరువాయి

బెర్లిన్: భారత్‌ను కీలక వినియోగదారుల విపణిగానే కాకుండా తయారీ, పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ), ఆవిష్కరణలకు ఒక వ్యూహాత్మక కేంద్రంగా జర్మనీ కంపెనీలు పరిగణిస్తున్నాయని భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. జర్మనీలో రెండు రోజుల పర్యటన ముగించుకున్న అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. సీమెన్స్ హెల్త్‌కేర్, బెర్టెల్స్‌మాన్ ఇన్వెస్ట్‌మెంట్, ఫోక్స్‌వ్యాగన్, స్కోడా వంటి కంపెనీల ప్రతినిధులతో పలు ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో సుమారు 2000 జర్మనీ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులను పెంచే మార్గాలపై చర్చించేందుకు మంత్రి ఇక్కడికి వచ్చారు. రెండు దేశాల మధ్య సంబంధాలు కేవలం వస్తు, సేవల వాణిజ్యానికే కాకుండా.. నైపుణ్యం, ఆవిష్కరణలు, అభివృద్ధి, తయారీలో పరస్పర సహకారానికి మార్గం చూపుతాయని అన్నారు. మరిన్ని పెట్టుబడులు, పారిశ్రామిక సహకారం, పరిశోధన, అభివృద్ధి దిశగా ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మార్చడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమన్నారు.'ప్రపంచ మార్కెట్లలో ఖర్చులను తగ్గించుకుని, మరింత పోటీతత్వాన్ని సాధించడం అనేది నేడు జర్మన్ పరిశ్రమ ముందున్న అతిపెద్ద సవాలు.. అందువల్ల వాళ్లు భారత్‌లో తయారీపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. భారత్‌లో ఇప్పటికే పెద్ద యెత్తున ఉన్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీలు)లో లక్షలాది మంది ప్రతిభావంతులైన యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తామని దాదాపు ప్రతి కంపెనీ చెబుతోంద'ని ఆయన వివరించారు. జర్మనీ కంపెనీలు గణనీయమైన విస్తరణకు ప్రణాళికలు రచిస్తున్నాయని, దాదాపు 2-5 ఏళ్లలో తమ కార్యకలాపాలను రెట్టింపు లేదా మూడింతలు చేయాలని చాలా కంపెనీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని తెలిపారు.

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
నిజం చెబుతాము - వార్త అందిస్తాము

కోదాడలో ఘనంగా ఎజీజౌఐ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం

- జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి గౌరవం, హక్కుల పరిరక్షణే లక్ష్యం



కోదాడ, అక్టోబర్ 25
సందేశం టైమ్స్ ప్రతినిధి:

తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎజీజౌఐ) ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం, వృత్తిపరమైన శిక్షణ తరగతుల కార్యక్రమం ఆదివారం కోదాడలోని వేమూరి సుధాకర్ (ఈ.ఆర్.ఎస్.) ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి నలమాద ఉత్తమ్ పద్మావతి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గ పరిధిలోని పాత్రికేయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కోదాడ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్య అతిథిగా పాల్గొనగా, మాజీ సర్పంచ్ శ్రీ పార సీతయ్య, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు శ్రీ అంజన్ గౌడ్, కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీ పడమూర్తి గాంధీ తదితరులు విశిష్ట అతిథులుగా హాజరై జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి గౌరవం, హక్కుల పరిరక్షణకు సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో జర్నలిజంపై సమగ్ర అవగాహన, ఆధునిక సాంకేతికత వినియోగం, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, వార్తల సేకరణలో వాస్తవ నిర్ధారణ (ఫ్యాక్ట్ చెకింగ్), వృత్తిపరమైన బాధ్యతలు తదితర అంశాలపై మార్గదర్శకత్వం అందించారు. జర్నలిజం రంగంలోకి కొత్తగా వస్తున్న యువతకు సీనియర్ జర్నలిస్టులు తమ అనుభవాలను పంచుకుంటూ విలువైన సూచనలు, దిశానిర్దేశం చేశారు. ఇదే వేదికపై పలువురు సీనియర్ జర్నలిస్టుల సేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎజీజౌఐ జాతీయ అధ్యక్షుడు శ్రీ శెట్టి అశోక్, జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీ వట్టికూటి భవాని, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ శెట్టి వెంకటేష్, జాతీయ జాయింట్ సెక్రటరీ శ్రీ డి. సంగమేశ్వర్, జాతీయ కోశాధికారి శ్రీమతి కాసే అమృత, జాతీయ ప్రచార కార్యదర్శి శ్రీ కె. సంగమేశ్వర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రీ కొండ మల్లేష్ గౌడ్, గౌరవ సలహాదారు శ్రీ చినగోని రాఘవేంద్ర గౌడ్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు శ్రీ పెటిక అభిలాష్, ఉపాధ్యక్షుడు శ్రీ బైరంట్ల క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీ వి.జె. కోలా, కార్యదర్శి శ్రీ మన్నె నాగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ మద్దె మల్లేష్, సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు శ్రీ కంభంపాటి సోమయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ శివదాసు శ్రీహరి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ నర్రా ప్రమోద్ రెడ్డి, శ్రీ గుండ్రపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ప్రసంగించారు. కోదాడ, అనంతగిరి, చిలుకూరు, మోతే, నడిగూడెం, మునగాల మండలాలకు చెందిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జర్నలిస్టుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం, జర్నలిస్టుల సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషి చేయడమే ఎజీజౌఐ లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు. "జర్నలిస్టుల సంక్షేమం -- వృత్తి గౌరవం -- హక్కుల పరిరక్షణ -- ఐక్యతే మా లక్ష్యం" అనే నినాదంతో అసోసియేషన్ నిరంతరం ముందుకు సాగుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి, ముఖ్య అతిథులు, విశిష్ట అతిథులు, వివిధ మండలాల జర్నలిస్టులు, ఎజీజౌఐ నాయకులు, పాత్రికేయ మిత్రులందరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నీట్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించిన జి. వంశీ మాధవ్‌కు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఘన సన్మానం



జహీరాబాద్, అక్టోబర్ 26 (సందేశం టైమ్స్ ప్రతినిధి):

జహీరాబాద్‌కు చెందిన వీరాంజలి, నరేశ్ కుమార్ దంపతుల కుమారుడు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలు వీరాంజలి కుమారుడు, డాక్టర్ సీతారాం గారి మేనల్లుడు జి. వంశీ మాధవ్ నీట్ పరీక్షలో అర్హత సాధించి ఎంబీబీఎస్ వైద్య విద్యలో సీటు సంపాదించిన సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జహీరాబాద్‌లోని అతిథి హోటల్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ మాధవ్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు. డాక్టర్ సీతారాం గారి సూచనలు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, వంశీ మాధవ్ కృషి, పట్టుదలతోనే వైద్య విద్యలో సీటు సాధించడం సాధ్యమైందని పలువురు పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే ఉన్నత విజయాలు సాధించవచ్చని వారు తెలిపారు. వంశీ మాధవ్ భవిష్యత్తులో వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హీరాలాల్, రాష్ట్ర నాయకులు నిమ్మల కిష్టయ్య, జహీరాబాద్ డివిజన్ నాయకులు పాండు, నారాయణతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని వంశీ మాధవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

సేవా కార్యక్రమాలతో ఘనంగా లింగాల కమల్‌రాజు జన్మదిన వేడుకలు





- నాగులవంచలో కేక్ కటింగ్, మెగా రక్తదాన శిబిరం నిర్వహణ

చింతకాని, అక్టోబర్ 26 (సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి శెట్టి సురేష్):

ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చింతకాని మండల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నాగులవంచ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటూ లింగాల కమల్‌రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పలువురు నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా ఆపదలో ఉన్న రోగులకు రక్తం అందించి ప్రాణాలు కాపాడాలనే సందేశాన్ని చాటారు. సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు నిర్వహించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. లింగాల కమల్‌రాజు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ ప్రజలకు అండగా నిలవాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంకెన రమేష్, బొడ్డు వెంకటరామారావు, వంకాయలపాటి లచ్చయ్య, పొనుగోటి రత్నాకర్, గడ్డం శ్రీను, కోపూరి నవీన్, నాదెండ్ల వెంకటేష్, పోటు నాగేశ్వరరావు, కొమ్ము ప్రభు, చపలమడుగు వీరాబాబు, కొండూరి పరిశుద్ధరావు, ఓబినబోయిన అచ్చయ్య, చిట్టిమోదు రాంబాబు, తుమ్మలపల్లి శ్రీను, బండి రామారావు, గోగుల నరసింహారావు, కాలంగి డేవిడ్, పిన్నెల్లి శ్రీను, కొమ్ము కృష్ణయ్య, పూర్ణయ్య, కొండలరావు, పర్చగాని గోపి, ఐతం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

సంగారెడ్డి, అక్టోబర్ 26 (సందేశం టైమ్స్ ప్రతినిధి):



తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (టీ.జే.డబ్ల్యూ.ఏ.) ఉమ్మడి మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ ఆనందంతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. సమాజంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రజలకు నిష్పక్షపాతంగా వార్తలను అందిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులకు అమ్మవారి ఆశీస్సులతో మనోధైర్యం, అంకితభావం కలగాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులు తమ వృత్తిపరమైన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అమ్మవారి దర్శనం ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించడంతో పాటు సభ్యుల మధ్య ఆత్మీయత, ఐక్యతను మరింత పెంపొందించిందని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసే జర్నలిస్టులకు ఆధ్యాత్మిక చింతన నూతన ఉత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గాంధీనగర్ కాలనీలో ఘనంగా లింగాల కమల్‌రాజు జన్మదిన వేడుకలు



- గులాబీ దుస్తుల్లో ఏడు నెలల చిన్నారి ప్రత్యేక ఆకర్షణ.. కేక్ కట్ చేసి సంబరాలు

చింతకాని, అక్టోబర్ 26 (సందేశం టైమ్స్ ప్రతినిధి):

ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని గాంధీనగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సంయుక్తంగా జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వేడుకల్లో సింగారపు గోవర్ధన్ కుమార్తె ఏడు నెలల చిన్నారి గులాబీ రంగు దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది మర్రి ప్రకాష్ మాట్లాడుతూ, జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో లింగాల కమల్‌రాజు మధిర నియోజకవర్గ అభివృద్ధి కోసం అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతో చర్చించి వివిధ అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా చింతకాని మండలానికి దళితబంధు పథకం తీసుకురావడంలో కమల్‌రాజు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలంతా సమన్వయంతో ముందుకు సాగుతామని, కమల్‌రాజు సహకారంతో పార్టీ పునర్వైభవానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల కొండల్, పులుసు నాగార్జున, నల్లపు రవి, కోసూరి వీరబాబు, కోట గురవయ్య, రామాల రమేష్, కోసూరి వెంకటసాయి, కాళంగి అనిల్, లింగాల అశోక్, అనిల్, ఎస్.కె. యాకోబ్, ఎం.డి. వాజిద్, ఊరుకోండ వీరబాబు, పాగ నరేష్, సింగారపు రమణ, కోసూరి లలిత, ఎలగందుల ఉపేందర్, సలీంద్ర ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

తక్కెళ్లపాడు వైఎస్సార్‌సీపీ నాయకులను కలిసిన జడ్పీటీసీ అభ్యర్థి ఉప్పెలి సుధారాణి

సంగారెడ్డి, అక్టోబర్ 26 (సందేశం టైమ్స్ ప్రతినిధి):



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండల జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఉప్పెలి సుధారాణి నందిగామ మండలంలోని తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కలిశారు ఈ సందర్భంగా తనకు మద్దతు తెలిపి జడ్పీటీసీ ఎన్నికల్లో విజయానికి సహకరించాలని ఆమె కోరారు గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామస్తులను కలిసి తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించి సహకరించాలని ఆమె కోరినట్లు తెలిపారు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి: ఆర్. కృష్ణయ్య



సంగారెడ్డి, అక్టోబర్ 26 (సందేశం టైమ్స్ మెదక్ జిల్లా ఇన్‌చార్జి):
తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం భవనంలో తన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫీజు బకాయిలను తక్షణమే చెల్లించడంతో పాటు కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాలలు వెంటనే సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫీజు బకాయిలు పూర్తిగా చెల్లించే వరకు ప్రభుత్వంపై తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రభు గౌడ్, ఉపాధ్యక్షుడు నీలం వెంకటేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతయ్య, పార్వతి కృష్ణ, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల మల్లికార్జున పాటిల్, కోశాధికారి కె. సుధాకర్ గౌడ్, కార్యదర్శులు గౌలీశ్వర్, ఎం. శ్రీనివాస్, ప్రవీణ్, విద్యార్థి సంఘం నాయకుడు శివ తదితరులు పాల్గొన్నారు.


గుడుంబా తయారీపై ఎక్సైజ్ దాడులు.. ఒకరి అరెస్టు

నర్సాపూర్, అక్టోబర్ 26 (సందేశం టైమ్స్ ప్రతినిధి):



మెదక్ జిల్లా నర్సాపూర్ పరిధిలో అక్రమ గుడుంబా తయారీ, మద్యం విక్రయాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. శివంపేట మండలం పంబండ గ్రామ సమీపంలోని భీమ్లా తండా పరిసర ప్రాంతంలో గుడుంబా తయారు చేస్తున్నట్లు అందిన సమాచారంతో దాడులు చేపట్టి ఒకరిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రెండు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు తయారీకి సిద్ధంగా ఉంచిన 30 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అలాగే, అనధికారికంగా ఐఎంఎల్ మద్యం విక్రయిస్తున్న రెండు బెల్ట్‌షాపులపై కేసులు నమోదు చేసి, 4.32 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గులాం ముస్తఫా పర్యవేక్షణలో ట్రైనీ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జ్ఞానేశ్వర్, ఎస్ఐ డి. శరత్ కుమార్, ట్రైనీ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సచిరథ, ఎక్సైజ్ సిబ్బంది రవి, హెడ్ కానిస్టేబుల్ స్వామి, కానిస్టేబుళ్లు మహేశ్ కుమార్, షాహిద్, రాజశేఖర్ తదితరులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. అక్రమంగా గుడుంబా తయారు చేసినా, మద్యం విక్రయించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అక్రమ మద్యం తయారీ, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

డిఎల్ రోడ్ లో డిసి మారుతీ రోజా ప్రచారం



౮7**నర్సాపూర్, అక్టోబర్ 26 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**
మండల కేంద్రంలోని స్థానికల వేడి మొదలైంది 1వ. బ్లాక్ వైసిపి అభ్యర్థి డిసి రోజా మారుతి డిఎల్ రోడ్ లో ఎంపీటీసీ స్థానాలకు బారిలో ఉన్న అభ్యర్థులు ప్రచారం మొదలుపెట్టారు 1 వ వార్డు ఎంపీటీసీ ఒకటవ వార్డు వైసిపి పార్టీ నుండి డి సి.రోజా మారుతి ఆదివారం ప్రచారం ముమ్మరం చేశారు డిల్.రోడ్ వైసీపీ శ్రేణులు తో కలిసి ఓటర్లను అడిగారు తమ ఓటును మాకు వేసి గెలిపించాలని వైసిపి ఎంపీటీసీ ఎంపీటీసీ అభ్యర్థుల అందరిని ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలోని మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు డీఎల్ రోడ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

తెలంగాణ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి..

-తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్
సింగర్ సంధ్యకు తెలంగాణ రచయితల వేదిక ఘన సన్మానం



సందేశం టైమ్స్
తెలంగాణ కళాకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని తెలంగాణ రచయితల వేదిక (తెరవే) కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ కోరారు. అంతర్జాతీయ కళాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రచయితల వేదిక జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కళాకారులు తమ పాటలు, నృత్యాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ అనేక సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారని తెలిపారు. తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో కళాకారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కామారెడ్డి ప్రాంతానికి చెందిన అనేకమంది కళాకారులు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తమ కళల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారని గుర్తుచేశారు. కళాకారులు సమాజంలోని సమస్యలను తమ పాటలు, ప్రదర్శనల ద్వారా ప్రజలకు వివరిస్తూ ఆహ్లాదంతో పాటు చైతన్యాన్ని అందిస్తున్నారని అన్నారు. అనేకమంది కళాకారులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ తెలంగాణ కళలు, సంస్కృతిని కాపాడేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కళాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం, ఆర్థిక సహాయం అందించాలని కోరారు. సింగర్ సంధ్యకు ఘన సన్మానం ఈ సందర్భంగా మద్నూర్ మండలానికి చెందిన యువ గాయని సంధ్యను తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తన గాత్రంతో పలువురిని ఆకట్టుకుంటున్న సంధ్య ఎన్నో పాటలు పాడటంతో పాటు వివిధ ప్రదర్శనల్లో పాల్గొని అవార్డులు, బహుమతులు అందుకున్నారని నిర్వాహకులు తెలిపారు. భాషా, సంస్కృతి పరిరక్షణకు సంబంధించిన గీతాల ద్వారా ప్రజల ప్రశంసలు పొందుతూ పలు చైతన్య కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని కొనియాడారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సింగర్ సంధ్య మాట్లాడుతూ, తనను తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో సన్మానించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి పాటలు పాడి కామారెడ్డి ప్రాంతానికి మంచి పేరు తీసుకొస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరవే జిల్లా ఉపాధ్యక్షులు నాగభూషణం, తిరుమల తిరుపతిరావుతో పాటు పలువురు వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.
2

పదోన్నతులతో బాధ్యతలు పెరుగుతాయి.. ప్రజలకు మెరుగైన సేవలందించాలి..

- పదోన్నతి పొందిన ఏడుగురు పోలీసు సిబ్బందికి ఎస్పీ రాజేష్ చంద్ర అభినందనలు

సందేశం టైమ్స్
పోలీసు శాఖలో పదోన్నతులు సిబ్బంది వృత్తిపరమైన ఎదుగుదలకు ప్రతీకలని, అదే సమయంలో మరింత బాధ్యతను పెంచడంతో పాటు విధుల పట్ల కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అన్నారు. కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన ఏడుగురు పోలీసు సిబ్బంది శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారిని అభినందించి, భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలందించాలని సూచించారు.పదోన్నతి పొందిన సిబ్బంది వివరాలు బి. రమేష్ – పీసీఆర్ కంట్రోల్ రూమ్ ఎం. సదయ్య – రామారెడ్డి పోలీస్ స్టేషన్ పి. రాధాకృష్ణ – బిచ్కుంద పోలీస్ స్టేషన్ టి. వీరబాబు – బీర్కూర్ పోలీస్ స్టేషన్జి. సాయిలు – బాన్సువాడ పోలీస్ స్టేషన్ ఆర్. బన్సీలాల్ – లింగంపేట పోలీస్ స్టేషన్ కె. రమేష్ – లింగంపేట పోలీస్ స్టేషన్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదోన్నతి పొందిన సిబ్బంది తమ కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని తెలిపారు. పోలీసు విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ప్రజలకు నాణ్యమైన సేవలందిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని, విధి నిర్వహణలో ఆదర్శంగా నిలవాలని పదోన్నతి పొందిన సిబ్బందికి ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తూ, తమపై విశ్వాసం ఉంచి ప్రోత్సహించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత బాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని పేర్కొన్నారు.



1

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులతో పాటు గ్రాడ్యుయేట్లు ఓట్లు నమోదు చేసుకోవాలి.

- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ - కొత్వాల
- పాల్వంచ నవభారత్ సెంటరులో ఆన్‌లైన్ నమోదులో పాల్గొన్న - కొత్వాల

సందేశం టైమ్స్
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను గ్రాడ్యుయేట్లు అయిన కాంగ్రెస్ శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఓట్లు నమోదులి చేసుకోవాలని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతం నవభారత్ సెంటరులో 33వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ బాలునాయక్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి, ఆన్‌లైన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ అక్టోబర్ 31 తేది 2023 సంవత్సరం వరకు పట్టభద్రులైన పాత, కొత్త ఓటర్లునమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ నమోదుకు చివరి తేదీ నవంబర్ 6 తేది అని, గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని కొత్వాల అన్నారు.నవభారత్ సెంటరులో 31, 32, 33, 48 డివిజన్ ల గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుకు కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో 33 డివిజన్ కార్పొరేటర్ బానోత్ బాలునాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, 48 డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్, నాయకులు బానోత్ రాములు నాయక్, గుగులోత్ రవి, వీరస్వామి, కోకా నాయక్, సీతయ్య, ఇస్లావత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పరిటాల గ్రామం లో కూటమి అభ్యర్థుల ప్రచార జోరు

- ఎంపీపీ అభ్యర్థిగా కోగంటి శివ నాగమల్లేశ్వరి ప్రచారంలో దూసుకెళ్తున్నారు



సందేశం టైమ్స్
కంచికచర్ల మండలం ఎంపీపీ అభ్యర్థి కోగంటి శివ నాగమల్లేశ్వరి పరిటాల గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు సైకిల్ గుర్తు కండువాలు పార్టీ జెండాలు కరపత్రాలతో ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు మల్లేశ్వరి కరపత్రం పంచుతూ ప్రచారంలో చురుగ్గా పాల్గొనడం వారి వెనుక పసుపు జెండా ఎగరవేస్తూ కార్యకర్తలు జై కొడుతున్నారుకూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని మల్లేశ్వరి కోరారు

కూరగాయల సాగుతో రైతులకు అధిక ఆదాయం..

-గురజకుంటలో 58 మంది రైతులకు రాయితీలు



సందేశం టైమ్స్:

రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పంట మార్పిడిని ప్రోత్సహిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. బిక్నూర్ మండలం గురజకుంట గ్రామంలో కూరగాయల సాగు చేస్తున్న 58 మంది రైతులకు ఉద్యాన శాఖ ద్వారా సుమారు రూ.4 లక్షల మేర రాయితీలు మంజూరయ్యాయని పేర్కొన్నారు.కూరగాయల సాగుకు ఎకరాకు రూ.9,600, మల్చింగ్ విధానానికి రూ.8,000 చొప్పున మొత్తం రూ.17,600 వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. పంట మార్పిడి ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కూరగాయల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చన్నారు. రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాయితీలు అందించినందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బిక్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్ రెడ్డి, సర్పంచులు సంతోష్ రెడ్డి, కుంట లింగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటం

- 1/70 చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను అడ్డుకోవాలి

- పెసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

సందేశం టైమ్స్:

నవంబర్ 2న దమ్మపేట తహసీల్దార్ కార్యాలయం ముట్టడి దమ్మపేట: ఆదివాసీల భూములు, హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఐక్యంగా పోరాడాలని ఆదివాసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనుల భూములకు రక్షణ కల్పించే 1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన అంశంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనుల హక్కులకు రక్షణగా ఉన్న చట్టాలను బలహీనపరిచే ప్రయత్నాలను అడ్డుకోవాలని, ఈ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతమైన న్యాయపరమైన వాదనలు వినిపించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ, ఏజెన్సీ ప్రాంతాల్లో భూ దోపిడీని అరికట్టడం, ఆదివాసీ మహిళలకు రక్షణ కల్పించడం, గిరిజనులపై వివక్ష, ఆధిపత్య ధోరణులకు అడ్డుకట్ట వేయడం వంటి డిమాండ్లతో నవంబర్ 2న దమ్మపేట తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. 1/70 చట్టాన్ని బలహీనపరచొద్దు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ఏరియాస్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్--1959కు 1970లో చేసిన సవరణల ద్వారా అమల్లోకి వచ్చిన 1/70 నియంత్రణలు షెడ్యూల్డ్ ప్రాంతాల్లో భూ బదలాయింపులను నియంత్రించేందుకు కీలకమైన రక్షణగా ఉన్నాయని నాయకులు పేర్కొన్నారు. గిరిజనుల భూములు గిరిజనేతరుల చేతుల్లోకి అక్రమంగా వెళ్లకుండా నిరోధించడమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 1/70 చట్టం రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1), ఐదో షెడ్యూల్ కింద ఉన్న ప్రత్యేక రక్షణ వ్యవస్థతో ముడిపడి ఉందని పేర్కొన్నారు. ఈ రక్షణలను బలహీనపరిస్తే ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూమి హక్కులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ల విషయంలో గిరిజనుల హక్కులను కాపాడేలా ప్రభుత్వాలు సమర్థవంతంగా వాదించాలని కోరారు. పెసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతాల్లో గ్రామసభల హక్కులు, స్థానిక స్వపరిపాలనకు సంబంధించిన నిబంధనలను గౌరవించాలని జేఏసీ నాయకులు అన్నారు. పంచాయతీల విస్తరణ (షెడ్యూల్డ్ ప్రాంతాలకు వర్తింపు) చట్టం-1996 (పెసా) గిరిజన ప్రాంతాల్లో గ్రామసభలకు కీలకమైన అధికారాలు, బాధ్యతలను కల్పిస్తుందని తెలిపారు.గ్రామసభల హక్కులు, సంప్రదాయాలు, సామాజిక వ్యవస్థలను గౌరవిస్తూ అధికారులు చట్ట నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని కోరారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో భూములు, సహజ వనరులు, గిరిజనుల ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో వర్తించే చట్టాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.భూ దోపిడీని అరికట్టాలి ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములపై అక్రమ ఆక్రమణలు, చట్టవిరుద్ధమైన బదలాయింపులపై వచ్చే ఫిర్యాదులను సమగ్రంగా విచారించాలని నాయకులు



డిమాండ్ చేశారు. రెవెన్యూ రికార్డుల్లో అవకతవకలు ఉన్నట్లు ఆరోపణలు వస్తే నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్ట ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ఆదివాసీ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజనులపై వివక్ష, ఆధిపత్య ధోరణులకు తావులేకుండా అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.“ఆదివాసీ హక్కులు మన హక్కులు”“ఆదివాసీ హక్కులు మన హక్కులు. ఐక్యతే మన బలం. ‘మావే నాటే.. మావే రాజ్యం’ అనే నినాదంతో మన భూమి, మన హక్కులు, మన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి” అని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివాసీ సమాజం ఐక్యంగా నిలబడితేనే హక్కుల పరిరక్షణ కోసం చేపట్టే ఉద్యమం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. నవంబర్ 2న దమ్మపేట తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీ సంఘాల నాయకులు, మహిళలు, యువత, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. గిరిజనుల రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

జగ్గయ్యపేట పట్టణంలోని 7వ వార్డులో వట్టెం మనోహర్ ఆధ్వర్యంలో మున్సిపల్ స్థానిక ఎన్నికల ప్రచారం

సందేశం టైమ్స్:



జగ్గయ్యపేట 7వ వార్డులో వైఎస్సార్‌సీపీ మున్సిపల్ ఎన్నికల ప్రచారం మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా షేక్ హఫీజున్నిసా ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బొడ్డు బ్యూలా ప్రియదర్శిని ఇద్దరిని ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసి స్థానిక ప్రజలు గెలిపించాలని జగ్గయ్యపేట పట్టణంలోని 7వ వార్డులో వట్టెం మనోహర్ ఆధ్వర్యంలో మున్సిపల్ స్థానిక ఎన్నికల ప్రచారం ఉత్సాహభరితంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వార్డులోని ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగింది ప్రజల ఆదరణ నాయకులు మరియు కార్యకర్తల ఉత్సాహం మధ్య ప్రచార కార్యక్రమం ముందుకు సాగింది ఈ కార్యక్రమంలో దివ్వెల రామారావు (మాజీ పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు) బద్దు నాయక్ గారు (వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు) పానకాల ప్రసాద్ (సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకులు) గంగోలు వినోద్ (మాజీ పట్టణ ట్రేడ్ అధ్యక్షులు) తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారుప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు

తక్కెళ్లపాడు వైఎస్సార్‌సీపీ నాయకులను కలిసిన జడ్పీటీసీ అభ్యర్థి ఉప్పెలి సుధారాణి

సందేశం టైమ్స్:

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండల జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఉప్పెలి సుధారాణి నందిగామ మండలంలోని తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కలిశారు ఈ సందర్భంగా తనకు మద్దతు తెలిపి జడ్పీటీసీ ఎన్నికల్లో విజయానికి సహకరించాలని ఆమె కోరారు గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామస్తులను కలిసి తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించి సహకరించాలని ఆమె కోరినట్లు తెలిపారు

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు ఎవరు ఆపలేరు

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

సందేశం టైమ్స్:

టీపీసీసీ ,డీసీసీ ఆదేశాల మేరకు ఆదివారం పరకాల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.ఆత్మకూరు మండలం అగ్రహంపహాడ్ గ్రామంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఉన్న జీఆర్ఎస్ గార్డెన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు.పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన ఈ కీలక సమావేశం జరగనుంది.వరంగల్-నల్గొండ-ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమంపై ప్రధానంగా చర్చించనున్నారు.కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడంతో పాటు, రాబోయే రోజుల్లో పార్టీని మరింత



బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై సమీక్షించనున్నారు.ఎస్ ఐ ఆర్ పేరుతో ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా నవంబర్ 1న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న చలో ఢిల్లీ నిరసన కార్యక్రమంపై నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు.ఎల్-నినో ప్రభావంతో ఎదురయ్యే పరిణామాలు, వాటిపై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించే అంశంపై చర్చించనున్నారు.నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవల్ ఏజెంట్లు గ్రామ, వార్డు, మండల, పట్టణ, డివిజన్ పార్టీ అధ్యక్షులు సమావేశానికి హాజరుకావాలని సూచించారు.మాజీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా విభాగాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొననున్నారు.పార్టీ శ్రేణులందరూ సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.

పెద్దాపురంలో బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం

- ఎమ్మెల్సీ ఆత్మకూరు మండల ఎన్నికల కన్వీనర్ ఇర్సడ్ల సదానందం

సందేశం టైమ్స్:

ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మండల ఎన్నికల కన్వీనర్ ఇర్సడ్ల సదానందం పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు.గత ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు సైతం తిరిగి నమోదు చేసుకోవాలని సూచించారు.మండలంలోని అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి పట్టభద్రుడికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమం కొనసాగింది.ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల్లో చైతన్యం కల్పించడంలో బీజేపీ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని కోరారు.గ్రామస్థాయిలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ గట్టు వేణు గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామునూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.బీజేవైఎం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్, బత్తుల రాజశేఖర్, కందికొండ ప్రవీణ్, రామ్మోహన్ తదితరులు



పాల్గొని నమోదు కార్యక్రమానికి సహకరించారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడూ తన ఓటు హక్కును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

ధర్మపురి బస్‌స్టేషన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన గావించిన మంత్రులు : పొన్నం ప్రభాకర్, అడ్లూరి. లక్ష్మణ్ కుమార్

- రూ. 2.57 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక సౌకర్యాల కల్పన

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో రూ. 13 వేల కోట్ల మేర లబ్ధి

- 2027 గోదావరి పుష్కరాల కోసం రూ. 226 కోట్లతో అభివృద్ధి పనులు



సందేశం టైమ్స్:

జగిత్యాల జిల్లా ధర్మపురి బస్‌స్టేషన్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు రూ. 2.57 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆధునీకరణ పనులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.అంతకు ముందు ధర్మపురి లక్ష్మీ నర్సింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఇరువురు మంత్రులకు అందజేశారు.బస్‌స్టేషన్‌లో ఆధునిక సౌకర్యాలు ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రాజెక్టులో భాగంగా రెండు ప్లాట్‌ఫారాల విస్తరణ, సీసీ పేవ్‌మెంట్, గ్రానైట్ ఫ్లోరింగ్, భవనానికి ఏసీపీ క్లాడింగ్, కొత్త మరుగుదొడ్ల నిర్మాణం, సెప్టిక్ ట్యాంక్ ఏర్పాటు, రూఫ్ స్లాబ్, సీలింగ్ మరమ్మతులు చేపట్టనున్నారు. అదేవిధంగా వర్షపు నీటి పారుదల వ్యవస్థ అభివృద్ధి, పెయింటింగ్, పల్లపు ప్రాంతాల్లో కంకర వేయడం, ల్యాండ్‌స్కేపింగ్, విద్యుదీకరణ, పంప్‌సెట్‌తో కూడిన బోర్‌వెల్ ఏర్పాటు చేయనున్నారు.మహిళలకు ఉచిత ప్రయాణం. ఆర్టీసీ సేవల విస్తరణ ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 360 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా మహిళలకు దాదాపు రూ. 13 వేల కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు.ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలు విస్తరించడంతోపాటు బాసర, భద్రాచలం, ధర్మపురి, గూడెం, కాళేశ్వరం తదితర పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ధర్మపురి నుంచి ముంబైకి ఏసీ బస్సు నడిపే ప్రతిపాదనను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటుకు చర్యలు 1993లో ప్రారంభమైన ధర్మపురి బస్‌స్టేషన్‌ను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటు చేయాలన్న స్థానిక ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఎన్నికలకు ముందే డిపో నిర్మాణానికి శంకుస్థాపన జరిగేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని కోరినట్లు వెల్లడించారు.పుష్కరాల అభివృద్ధికి రూ. 226 కోట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని పుణ్యక్షేత్రాలు, ఘాట్లు, రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ధర్మపురి ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 10 కోట్లు, పుష్కర ఘాట్లు, బైపాస్ రహదారులు తదితర అభివృద్ధి పనులకు సుమారు రూ. 226 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, బస్‌స్టేషన్ ఆధునీకరణతో వారికి మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఆలయాలు, ఘాట్లు, రహదారుల అభివృద్ధితో పుష్కరాల సమయంలో భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి రాజేష్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ దినేష్, నాయకులు చిలుముల.లక్ష్మణ్ సంఘు నర్సింగం సావుల్ల.భీమయ్య కస్తూరి రామ్ కిషన్ కస్తూరి శ్రీనివాస్ సర్పంచ్ రామ్ దేని మొగిలి చిట్నాజి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు ఆర్.టి.సి. అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, రెవెన్యూ సిబ్బంది దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అతి భయంకర కరువు రాబోతుంది

సందేశం టైమ్స్:

నీరు...విద్యుత్.. ఆహారం చాలా పొదుపుగా ఉపయోగిద్దాం...వృథా ను నివారిద్దాం.

ఈ అతి ముఖ్యమైన విషయాన్ని కుటుంబ సభ్యులందరూ తెలుసుకొని పాటించి మిగతా వారికి ఆదర్శంగా నిలుద్దాం...కరువు పరిస్థితుల నుండి బయట పడదాం అక్టోబర్ 2026 లోనే, మన ఛాతిపై 75% నీటి కొరత అనే భయంకరమైన దెయ్యం వచ్చి కూర్చుంది! ఇంకా వేసవి రావాల్సి ఉంది! కొంచెం ప్రశాంతంగా వేళ్ళ మీద లెక్కేసి, క్యాలెండర్ లెక్క చూడండి:

- 1) అక్టోబర్ (వర్షాకాలం ముగుస్తూనే కరువు!)

- 2) నవంబర్ (చలి మొదలైంది, కానీ డ్యామ్ లో నీరు లేదు)

- 3) డిసెంబర్ (గులాబీ చలి, కానీ ఆందోళన మేఘాలు)

- 4) జనవరి 2027 (కొత్త సంవత్సరం ప్రారంభమే కొరతతో)

- 5) ఫిబ్రవరి (బావుల్లో నీటి మట్టం పడిపోతుంది)

- 6) మార్చి (ఎండ వేడి మరియు నీటి కొరత దెబ్బ)

- 7) ఏప్రిల్ (మండే ఎండలు మరియు ట్యాంకర్ కోసం ఎదురుచూపు)

- 8) మే (నీటి ఒక్కో చుక్క కోసం జీవన్మరణ పోరాటం!)

వరుసగా 8 నెలలు... అంటే మొత్తం 240 రోజులు!

ఆలోచించండి, ఈ రాబోయే ఎనిమిది నెలలు మనం ఎలా గడపబోతున్నాం? ఎనిమిది నెలలు అంటే చిన్న విషయం కాదు.మరియు ఒక అతి పెద్ద భ్రమను మనసులో నుండి తీసేయండి – "కరువు అనేది కేవలం రైతుల సమస్య, మనకు ఏం సంబంధం?" నీటిని పొదుపు చేసే ఉపాయాలు (ఈరోజు నుండే మిషన్ మోడ్ లో అమలు చేద్దాం!)

1. 'సగం గ్లాసు' ఆతిథ్య సూత్రం:
మన ఇంటికి అతిథి వచ్చినప్పుడు మనం మర్యాదగా చెంబు నిండా లేదా పెద్ద గ్లాసు నిండా నీళ్లు ఇస్తాం. అతిథి రెండు గుటకలు తాగి మిగిలిన మూడు వంతుల నీళ్లను నేరుగా బేసిన్ లో పోసేస్తారు.– ఉపాయం: ఇకపై ఇంటికి వచ్చిన ప్రతి వ్యక్తికి మొదట సగం గ్లాసు నీళ్లే ఇద్దాం. వినయంగా చెబుదాం, "నీరు చాలా విలువైనది, మీకు ఇంకా కావాలంటే తప్పకుండా చెప్పండి." అతిథి కూడా సంతోషిస్తారు, వేల లీటర్ల నీరు వృధా కాకుండా ఆగుతుంది!

2. 'ఒక బకెట్' ఛాలెంజ్ (షవర్ కి శాశ్వతంగా గుడ్ బై చెబుదాం!):
షవర్ కింద నిలబడి పాటలు పాడుతూ స్నానం చేసేటప్పుడు ఎన్ని వందల లీటర్ల నీరు వృధా అవుతుందో మనకు అంచనానే ఉండదు.
– ఉపాయం: రాబోయే ఎనిమిది నెలలు షవర్ పూర్తిగా బంద్! కేవలం ఒక బకెట్ మరియు ఒక చెంబు. ఒక మనిషి స్నానానికి రోజుకు కనీసం 30 నుండి 40 లీటర్ల నీరు ఆదా అవుతుంది. ఇంట్లో 4 మంది ఉంటే రోజుకు 150 లీటర్ల నీటి పొదుపు!

3. =ా నీటి 'రివర్స్' మాస్టర్ స్ట్రోక్:
మన ఇంట్లోని వాటర్ ప్యూరిఫైయర్ (=ా) 1 లీటరు తాగే నీటిని శుద్ధి చేయడానికి ఏకంగా 3 లీటర్ల వేస్ట్ నీటిని బయటకు పంపిస్తుంది. మనం ఆ నీటిని పైపు ద్వారా నేరుగా బేసిన్ లోకి వదిలేస్తాం.– ఉపాయం: ఆ వేస్ట్ నీటి పైపును ఒక పెద్ద క్యాన్ లో లేదా బకెట్ లో వదలండి. ఆ నీరు అస్సలు మురికి కాదు! ఆ నీటిని నేల తుడవడానికి, గిన్నెలు కడగడానికి, బట్టలు ఉతకడానికి లేదా టాయిలెట్ ఫ్లష్ కి వాడుకోవచ్చు.

4. 'బేసిన్ లీకేజీ' మరియు షేవింగ్–బ్రష్ కట్:
ఉదయం బ్రష్ చేసేటప్పుడు లేదా గడ్డం చేసుకునేటప్పుడు కుళాయిని ధారగా వదిలే అలవాటు చాలా మందికి ఉంటుంది.
– ఉపాయం: షేవింగ్ చేసేటప్పుడు ఒక మగ్గులో నీరు తీసుకోండి. బ్రష్ చేసేటప్పుడు పళ్ళు తోమే వరకు కుళాయి పూర్తిగా కట్టేయండి, నోరు కడుక్కునేటప్పుడు మాత్రమే కుళాయి తిప్పండి. ఈ ఒక్క చిన్న అలవాటుతో కుటుంబం రోజుకు 50 లీటర్ల నీటిని ఆదా చేయవచ్చు.

5. 'కారు కడగడం బంద్, కేవలం డ్రై క్లీనింగ్ మాత్రమే!':
ఉదయాన్నే లేచి పైపు పెట్టి ధారగా నీటితో కారు కడగడం అంటే ప్రస్తుత పరిస్థితిలో నీటిని చంపడంతో సమానం.– ఉపాయం: కారు / వాహనాలు కడగడానికి పైపు వాడటం పూర్తిగా ఆపేద్దాం! వారానికి ఒకసారి లేదా రెండుసార్లు ఒక చిన్న బకెట్ నీటితో తడి గుడ్డతో వాహనాలను తుడిచేద్దాం. మన వాహనాలు కొంచెం తక్కువ మెరిసినా పర్లేదు సోదరా, కానీ ప్రకృతి మరియు మన భవిష్యత్తు తప్పకుండా మెరుస్తుంది.

6. 'కూరగాయలు–బియ్యం' వాటర్ బ్యాంక్:
ఇంట్లో అమ్మ, భార్య లేదా చెల్లి కూరగాయలు కడిగినా, బియ్యం–పప్పు కడిగినా, ఆ నీటిని మనం నేరుగా బేసిన్ గొట్టంలోకి వదిలేస్తాం.– ఉపాయం: వంటగదిలో కూరగాయలు, ధాన్యాలు కడిగిన నీటిని వేరే గిన్నెలో పట్టుకుని, ఆ పోషకాల నీటిని డాబా మీద లేదా బాల్కనీలోని మొక్కల కుండీలలో పోయండి. మొక్కలకు సహజ ఎరువు–నీరు దొరుకుతుంది, మన కుళాయి అమూల్యమైన నీరు ఆదా అవుతుంది!

7. 'చుక్క–చుక్క' లీకేజీపై సర్జికల్ స్ట్రైక్:
మన ఇంట్లో లేదా భవనంలో కుళాయి నుండి 'టిప్–టిప్' అని నీరు కారుతుంటే, మనం "పోనీలే, చుక్కే కదా కారుతుంది" అని పట్టించుకోం.– ఉపాయం: ఆ ఒక్కో చుక్క 24 గంటల్లో నిండా 20 లీటర్ల బకెట్ ని నింపుతుంది! ఈరోజే ప్లంబర్ ని పిలిచి ఇంట్లోని లీకేజీలన్నీ బంద్ చేయండి. ప్లంబర్ దొరికే వరకు ఆ కుళాయి కింద ఒక గిన్నె పెట్టి, ఆ పోగైన నీటిని వాడుకోండి.

8. ఫ్లష్ ట్యాంక్ లో 'ఒక లీటరు బాటిల్' ట్రిక్:
మనం ఒకసారి ఫ్లష్ చేస్తే ట్యాంక్ నుండి నేరుగా 8 నుండి 10 లీటర్ల నీరు వెళ్లిపోతుంది.– ఉపాయం: ప్లాస్టిక్ 1 లీటరు బాటిల్ లో నీరు లేదా ఇసుక నింపి, మూత గట్టిగా బిగించి ఆ బాటిల్ ని మీ ఫ్లష్ ట్యాంక్ లోపల పెట్టేయండి. దీనివల్ల ప్రతిసారి ఫ్లష్ చేసేటప్పుడు 1 లీటరు నీరు తక్కువ వాడబడుతుంది,

9. పనిమనిషికి గిన్నెలు కడిగేటప్పుడు కుళాయి కట్టేయమని, గిన్నెలు కడిగేటప్పుడు కుళాయిని చిన్నగా వదలమని గట్టిగా చెప్పండి.

10. వాషింగ్ మెషీన్ లో ఖ్ఫవతీ శ్రీవజవశ్రీ

కమలం గుర్తుకు ఓటు వేసి కూటమి బలపరిచిన 7 వ వార్డ్ బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని వీసం పద్మ వారిని గెలిపించండి



సందేశం టైమ్స్:

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం లో మున్సిపల్ ఎన్నికల లో కూటమి బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులు వార్డు ల లో ముమ్మరంగా ప్రచారం లో చేస్తున్నారు ఈ సందర్భంగా వీసం పద్మ మీడియాతో మాట్లాడుతూ కూటమి బలపరిచిన 7 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిని గా పోటీ చేస్తున్నానని కమలం గుర్తుకు ఓటు వేయమని ఛైర్మన్ అభ్యర్థి వంశీ వారికి సైకిల్ గుర్తుకు ఓటు వేయమని వార్డ్ లో గల ప్రతి ఇల్లు తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ గెలిస్తే మీ సమస్యలు పరిష్కరిస్తా నంటూ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం చేస్తున్నారు ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ నాయకులు పోరుగంటి నరసింహారావు ఉన్నం గిరిబాబు కొత్త సాంబశివరావు కేదార్నాథ్ శర్మ వీసం రాఘవ తెలుగుదేశం పార్టీ నాయకులు బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం

: హాజరైన మంత్రి వివేక్ ఎంపీ వంశీకృష్ణ ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రామారావు ఎమ్మెల్సీ కోదండరాం

సందేశం టైమ్స్:



తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం సందర్భం పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఎంబి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం వేడుకలు ఆ సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, ఉద్యమ నాయకులు ఎమ్మెల్సీ కోదండరాం లా తో పాటు హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకట్ స్వామి ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామారావు లు మాట్లాడుతూ హమాలి కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటదని సంక్షేమానికి పాటుపడుతూ అని తెలిపారు అనంతరం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎమ్మెల్సీ కోదండరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం హమాలీ కార్మికుల సంక్షేమానికి టోటల్గా కార్మిక రంగ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కార్మికుల అభివృద్ధి సంక్షేమం కొరకు పాటుపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో హమాలి సంఘ నాయకులు హమాలి కార్మికులు తదితరులు భారీగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు మరియు హమాలీ సంఘం నాయకులు, హమాలీ
లు తదితరులు పాల్గొన్నారు..

దసరా సెలవుల్లో విద్యార్థులకు ఉపాధి కొలువుల శిక్షణ

సందేశం టైమ్స్:

జగిత్యాల జిల్లా వెలుగటూర్ మండలం కుమ్మరి పల్లె టీజీ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు దసరా పండుగ సెలవుల్లో స్వయం ఉపాధి కల్పనలో భాగంగా వృత్తి విద్య రిటైల్ మార్కెటింగ్ తో పాటు ఇతర కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ సందీప్ రాజు ఓ ప్రకటనలో తెలిపారు విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు వృత్తి విద్యలో అనుభవం కల్పించాలని లక్ష్యంతో ఇంటర్నెట్ షిప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రిటైల్ మార్కెటింగ్ మేనేజ్మెంట్ వివిధ భాగాల్లో పలు స్టోర్లలో శిక్షణ పొందుతున్నట్లు కస్టమర్లతో వ్యవహరించే విధానం విక్రయ నైపుణ్యాలు స్టాక్ నిర్వహణ కమ్యూనికేషన్ నైపుణ్యాల వంటి అంశాలపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పిస్తున్నట్లు ఈ శిక్షణతో విద్యార్థులకు క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం సమయపాలన బృందస్ఫూర్తి పెంపొందించడంతోపాటు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునే అవకాశం ఉందని రిటైల్ మార్కెటింగ్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి ప్రధాన లక్ష్యంగా శిక్షణనిస్తున్నట్లు తెలిపారు వృత్తి విద్య కోర్స్ శిక్షకులు నూతి రవీందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తు ఉపాధికి బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
నిజం దాగదు - వాస్తవం ఆగదు
26-10-2026

జగిత్యాలను కరువు జిల్లాగా ప్రకటించాలి :

- బిజెపి ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్

సందేశం టైమ్స్:



జగిత్యాల జిల్లాలో ని ఆయా మండలాల్లో రైతాంగం సాగు చేస్తున్న వరి,పత్తి,మొక్కజొన్న, పసుపు పంటలు ఎల్ ని నో ప్రభావంతో ఎండిపోయే ప్రమాదం ఉన్నందున జగిత్యాల జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించి, సహాయక చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్ ఓ ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎల్ ని నో ప్రభావంతో వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో, బావుల్లో పంట సాగుకు సరిపడా నీరందడం లేదని, దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కరెంటు కోతల వల్ల రైతులంతా తీవ్ర ఆవేదన చెందుతున్నారని రాంబాబు యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జగిత్యాలను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి, రెండు వేల కోట్ల నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికార యంత్రాంగం అన్ని గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలన చేసి, పంట నష్టపోతున్న రైతుకు ఎకరాకు 40 వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. కరువుతో అల్లాడిపోతున్న ప్రజలందరికీ తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టడంతో పాటు నిత్యవసర సరుకులు కూడా అందించాలని అన్నారు.

వెంకటాపూర్ లో మహిళ నిరాహార దీక్ష

- ఆడపిల్ల పుట్టిందని వేధింపులు
- అదనపు కట్నం కోసం చిత్రహింసలు
- ఇంటికి తాళాలు - గేటు ముందే పసి బిడ్డతో దీక్ష
- అరుణ రాకను చూసి పారిపోయిన భర్త, అత్త - మామ, మరిది

సందేశం టైమ్స్:

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో అత్తగారి ఇంటి గేటు ముందు ఓ మహిళ ఆదివారం నిరహార దీక్షకు దిగింది. ఆమె రాకను గమనించిన భర్త బర్కమ్ గణేష్, అత్త బర్కమ్ రాజు, మామ బర్కమ్ గంగాధర్, మరిది బర్కమ్ ప్రణీత్ లు ఇంటికి, గేటుకు తాళాలు వేసి పారిపోయారని బాధితురాలు బర్కమ్ అరుణ ఆరోపిస్తోంది. ఆమె కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. బుగ్గారం మండలం గోపులాపూర్ కు చెందిన గోవిందుల అరుణ అలియాస్ బర్కమ్ అరుణ కు కోరుట్ల మండలం వెంకటాపూర్ కు చెందిన బర్కమ్ గణేష్ తో 2023 ఆగస్ట్ 31న వివాహం జరిగింది. పెండ్లి సమయంలో ఆమె తల్లిదండ్రులు 14 తులాల బంగారం, నాలుగు లక్షల రూపాయలు నగదు, లాంఛనాల ప్రకారం ఇతర సామగ్రి అప్పగించారు. వీరికి హారిక అనే కూతురు జన్మించగా ఆడబిడ్డ పుట్టిందని, వేధింపులకు గురిచేశారు. మీ తల్లిదండ్రులను ఇంకా అదనపు కట్నం ఇవ్వమని అడగాలని ఆడ పిల్ల పుట్టిన నాటి నుండి అరుణ ను భర్త, అత్త, మామ, మరిది చిత్రహింసలకు గురిచేసినట్లు ఆమె ఆరోపిస్తోంది. పలు సార్లు, అరుణ ను, ఆమె తల్లి గోవిందుల పద్మను సైతం గతంలో కొట్టి రక్తగాయాల పాలు చేశారని అరుణ ఆరోపిస్తోంది. బిడ్డ పుట్టిన నాటి నుండి నేటి వరకు బిడ్డను, తల్లిని ఇంటికి రాకుండా అనేక రకాల హింసలు పెట్టినట్లు, ఆమె తల్లిదండ్రులు ఇచ్చిన 14 తులాల బంగారం, నాలుగు లక్షల నగదు రూపాయలు కూడా ఇవ్వకుండా అత్త - మామలు బర్కమ్ రాజు - బర్కమ్ గంగాధర్ లు కాజేశారని అరుణ కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. తనకు న్యాయం చేయాలనీ, ఇటీవలే అరుణ తండ్రి విదేశాలలో చనిపోయారని, అప్పుల పాలు అయ్యామని, బిడ్డను సాధలేక, పసి బిడ్డతో తాను ఏ పని చేసుకోలేక పస్తులతో కాలం వెళ్లదీస్తున్నానని అరుణ తెలిపింది. అనేక సార్లు పలువురు పెద్ద మనుషులతో కలిసి వెళ్ళి తనకు, తన బిడ్డకు న్యాయం చేయాలనీ, మమ్ములను ఇంట్లోకి అనుమతించి సాధాలని ఎంత బ్రతిమిలాడినా భర్త, అత్త - మామ, మరిది సాగనీయడం లేదని అరుణ ఆరోపిస్తోంది. కనీసం నా తల్లిదండ్రులు పెట్టిన 14 తులాల బంగారం, నాలుగు లక్షల



నగదు రూపాయలు ఇచ్చినా తన బిడ్డను తాను సాధుకొని బ్రతుకు తానని ఎంత బ్రతిమిలాడినా మామ గంగాధర్, అత్త రాజు, భర్త గణేష్, మరిది ప్రణీత్ లు కనికరించడం లేదని అరుణ ఆవేదన వ్యక్తం చేస్తోంది. తాను, తన బిడ్డ అనారోగ్యాల పాలు అయినా భర్త , అత్త మామలు పట్టించు కోవడం లేదని అరుణ కన్నీరు - మున్నీరుగా విలపిస్తోంది.ఇప్పటికైనా తనకు, తన బిడ్డకు న్యాయం చేయాలని అరుణ వేడుకుంటుంది. తన, తన బిడ్డ హారిక భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని మాకు న్యాయం జరిగేంత వరకు భర్త ఇంటి ఎదుట నిరాహార దీక్ష విడిచేది లేదని అరుణ పేర్కొంది. గత రెండున్నర ఏండ్లుగా అనేక ఇబ్బందులు, నరక యాతన అనుభవిస్తున్నట్లు అరుణ ఆరోపిస్తోంది.

సేవా కార్యక్రమాలకు నిలయంగా 'శంకర్ నగరం'.. కాలడి శ్రీ ఆది శంకరాచార్య మఠం సభ్యుల వెల్లడి



సందేశం టైమ్స్:

కాలడి శ్రీ ఆది శంకరాచార్య మఠం ఆధ్వర్యంలో జరుగుతున్న మిన్నంటిన సేవా కార్యక్రమాలతో ఈ పరిసర ప్రాంతం 'శంకర్ నగరం'గా మారిందని, రాబోవు కాలంలో దీనిని సేవా, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రధాన నిలయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మఠం సభ్యుల బృందం ప్రకటించింది. మల్కాజ్‌గిరి జిల్లా కౌకూర్ విలేజ్ లోని శ్రీ కాలడి ఆది శంకరాచార్య మఠంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ ఉన్నికృష్ణన్, మేనేజింగ్ ట్రస్టీ దుర్గా ప్రవంతి, నూకల ఉదయ్ లు మాట్లాడారు.
జగద్గురు ఆది శంకరాచార్యుల పవిత్ర అడుగుజాడల్లో నడుస్తూ.. సేవ, సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు అద్వైతత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా ఈ సామాజిక సేవలకు శ్రీకారం చుట్టినట్లు వారు వెల్లడించారు. 2024లో స్థాపితమైన ఈ మఠం, అతి స్వల్ప కాలంలోనే బహుముఖ సేవా కార్యక్రమాలతో ప్రజలకు ఎంతో చేరువైందని కొనియాడారు. మఠం పరిధిలో ప్రధానంగా నాలుగు రకాల అద్వైత విలువల తో కూడిన ముఖ్య సేవలను అందిస్తూ, వాటి ఫలితాలను సైతం ప్రజలకే పంచేలా భవిష్యత్ కార్యాచరణను రూపొందించినట్లు వివరించారు.

ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యం - ప్రకృతి వైద్య విధానాలను ప్రతి ఒక్కరూ ఆదరించాలి

- పెసరు విజయ్ చందర్ రెడ్డి
- ఎలుకతుర్తిలో తంగేడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

సందేశం టైమ్స్:

హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి గ్రామంలో ఆదివారం తంగేడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, బీజేపీ కొత్తగూడెం--భద్రాద్రి ఇన్‌చార్జి డా. పెసరు విజయ్ చందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయుర్వేదం మన భారతీయ సంస్కృతిలో భాగమైన ప్రాచీన వైద్య విధానమని పేర్కొన్నారు. ప్రకృతి సిద్ధమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన దినచర్య ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఆయుర్వేదం ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు వ్యాధుల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన వైద్యుల సలహా మేరకు ఆయుర్వేద చికిత్సలు పొందాలని, వైద్యుల సూచన లేకుండా మందులు వాడకూడదని తెలిపారు. ఆధునిక వైద్యంతో పాటు ఆయుర్వేదంపై శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవడం అవసరమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పేదలకు, అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం అభినందనీయమని తంగేడ ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ కుటుంబం, సమాజం



ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగితే గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయని డా. పెసరు విజయ్ చందర్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర యూత్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పులిమామిడి రాజు

సందేశం టైమ్స్:

సంగారెడ్డి పట్టణంలో షేక్ మహబూబ్ ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి సంగారెడ్డి పట్టణంలోని రెడ్లస్ హోటల్‌లో తెలంగాణ యూత్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్‌ను శాలువాతో



ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పులిమామిడి రాజు మాట్లాడుతూ, షేక్ మహబూబ్ మీడియా రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజలకు, సమాజానికి మరింత సేవ చేయాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ ఫెడరేషన్ (టి వై జె యఫ్) నాయకులు, మీడియా మిత్రులు, పాత్రికేయులు, షేక్ మహబూబ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వృద్ధురాల మృతి అంత్యక్రియలు నిర్వహించిన సర్పంచ్ రమేష్

సందేశం టైమ్స్:

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన మెరుగు లక్ష్మి 70 సంవత్సరాల వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు ఆమె మృతి పై అనుమానాలు వ్యక్తం కావడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు స్థానికుల కథనం ప్రకారం లక్ష్మి సుమారు 30 ఏళ్ల క్రితం తన మొదటి భర్త పిల్లలకు దూరమై రాజారాం పల్లి గ్రామానికి వచ్చారు అక్కడ మరో వ్యక్తితో కలిసి సహజీవనం సాగించారు అయితే కొన్నేళ్ల క్రితం ఆ వ్యక్తి మరణించడంతో ఆమె ఒంటరిగా జీవిస్తున్నారు అని గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శుక్రవారం రాత్రి మృతి చెందారు మృతి చెందిన వృద్ధురాలు లక్ష్మి మృతి పై స్థానికులు ఆమె బంధువులకు స్థానిక సర్పంచ్ కి తెలిపారని అయితే కుటుంబ సభ్యులు ఎవరు ఆమె అంత్యక్రియలకు హాజరు కాలేదని దీనితో స్థానిక సర్పంచ్ సంఘ రమేష్ ముందుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు అనాధ శవం అంత్యక్రియలు ఓ అశ్వమేత యాగంతో సమానమని ఇంతటి పుణ్యం చేసిన సర్పంచ్ సంఘ రమేష్ కు ఆ యాగంతో సమానమైన పుణ్యం దక్కుతుందని పెద్దలు గ్రామస్తులు అంటున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దాసరి మల్లేశం కారోబార్



బొంగాని హరీష్ యువకులు భాస్కర్ రెడ్డి బొంగాని సురేష్ 99 టీవీ రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
నిజం చాగదు - నిక్కర అగదు
26-10-2026

మునిపల్లి మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

- ఎకరానికి రూ.25 వేల పంట నష్టపరిహారం అందించాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్

సందేశం టైమ్స్:

మునిపల్లి మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మునిపల్లిలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో స్థానిక సర్పంచులు, పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎల్‌నినో ప్రభావం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా మండలంలో పత్తి, చెరకు, మిర్చి పంటలు దెబ్బతిన్నాయని, పెట్టుబడులు పెట్టిన రైతులు ఆశించిన దిగుబడులు రాక ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు.

రైతులకు 18 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

వ్యవసాయానికి రోజుకు నాలుగు నుంచి ఐదు గంటలు మాత్రమే విద్యుత్ అందుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ కోతల కారణంగా పంటలకు సకాలంలో నీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వం స్పందించి రోజుకు 18 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.

ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం అందించాలి

ముఖ్యంగా మిర్చి, చెరకు పంటలు నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో గుర్తించి, పంట నష్టాన్ని అంచనా వేసి అర్హులైన రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతుబంధు నిధులు విడుదల చేయాలి: రైతుబంధు పెట్టుబడి సాయం అందక రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. మండలంలోని వ్యవసాయ పరిస్థితులు, సాగునీటి కొరత, విద్యుత్ సమస్యలను సమీక్షించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా, వ్యవసాయాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని పైతర



సాయికుమార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తాజా మాజీ జెడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్, మాజీ ఎంపీపీ చంద్రయ్య, మండల నాయకులు మంతూరి శశికుమార్, బండారి పాండు, సర్పంచులు ఇర్ఫాన్ పటేల్, విట్టల్, మల్లేశం, రమేష్, సంగమేశ్వర్, దయానంద్, రాజు, నాయకులు గడ్డం భాస్కర్, మాజీ సర్పంచులు పైతర మొగులయ్య, గోపులారం బాగయ్య, గోపులారం బక్కన్న, గార్లపల్లి శంకరయ్య, మేల సంఘం శ్రీనివాస్, చీలపల్లి మౌలానా, తుడుం దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.
1

డ్వాక్రా మహిళల కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె



సందేశం టైమ్స్:

అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం నిర్మించనున్న కమ్యూనిటీ భవనానికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణ శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ భవనం మహిళల సమావేశాలకు, సంఘ ముఖ్య కార్యకలాపాలకు ఉపయోగపడనుంది. డ్వాక్రా మహిళలకు అవసరమైన వసతులు కల్పించడంలో భాగంగా ఈ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీసీసీ సభ్యులు మద్దిశెట్టి సత్యప్రసాద్, గ్రామపంచాయతీ సర్పంచ్ ఇస్లావత్ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ కుంపటి వేణు, మారగాని నాగేశ్వరరావు, వార్డు సభ్యులు కాసిన కుమారి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి: సీఐ ఎన్. ఎలక్షన్ రెడ్డి

- 39వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్న కీసర సీఐ, ఎస్ఐ

సందేశం టైమ్స్:

కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆదివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 39వ వారం జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కీసర పోలీస్ స్టేషన్ నూతన సీఐ ఎన్. ఎలక్షన్ రెడ్డి, ఎస్ఐ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కీసర సీఐ ఎన్. ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సామాజిక న్యాయాన్ని కల్పించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన విద్య, సమానత్వం, ఐక్యత మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. విద్య ద్వారానే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందని, యువత చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు.



సమాజంలో కుల, మత భేదాలకు తావులేకుండా పరస్పర గౌరవంతో మెలగాలని, చట్టాలపై అవగాహన పెంచుకొని బాధ్యతగల పౌరులుగా ఉండాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు అందించేందుకు అంబేద్కర్ సంఘం నిర్వహిస్తున్న జ్ఞానమాల కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గొల్లూరి రాజు, గౌరవ అధ్యక్షుడు మంగళపూరి వెంకటేష్,ముఖ్య సలహాదారు గుజ్జుక పరుశురాం,ప్రధాన కార్యదర్శి ఉల్లి సురేష్, కోశాధికారి గాలి సురేష్,రామకృష్ణ, సందీప్, గౌతమ్, ఉపాధ్యక్షులు పాడుగుల రూపాచంద్రమౌళి,ఎం.డి.యూనిస్ బాయ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు పాము రంగయ్య,టార్జాన్ వెంకటేష్,సలహాదారులు బండెల స్వామి, సంపత్, మాదాసి రవి, జల్లా నరసింహ, మాల సంఘం సలహాదారుడు యాటరాజు,సానాది సాయిబాబ,ఫాతిమా, వెంకటమ్మ పాల్గొన్నారు.

యాదగిరిపల్లిలో రూ.22 లక్షలతో రోడ్డు పనులకు శ్రీకారం

- కీసర డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రామిడి స్వప్న -విజయ రెడ్డి



సందేశం టైమ్స్:

కీసర డివిజన్ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ రెడ్డి, డివిజన్ కమిటీ డి సి సి కమిటీ ఆధ్వర్యంలో యాదగిరి పల్లి గ్రామంలో ఆదివారం రూ.22 లక్షల వ్యయంతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కోల కృష్ణ యాదవ్, డిసిసి కమిటీ జనరల్ సెక్రెటరీ శివలింగాల శ్రీనివాస్ గౌడ్, సెక్రెటరీ బక్కని నర్సింగ్ రావు, డివిజన్ కమిటీ జనరల్ సెక్రటరీలు తటాకం లక్ష్మణ్ శర్మ, రామిడి శ్రీనివాసరెడ్డి, నూనె ముంతల హరిబాబు, వైస్ ప్రెసిడెంట్లు పూట పెంటయ్య, మంకీ రాజు, సెక్రెటరీ స్పోక్స్ పర్సన్ జూపల్లి రవీందర్, చర్లపల్లి కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ కావాలి భరత్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు ఎన్నింటి కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారి నవీన్, అండ్ బిఎల్ఏలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై సమష్టి పోరాటం.

- రాష్ట్ర అధ్యక్షులు నారగోని పోరుషోత్తం, ప్రధానకార్యదర్శి తోకల అనిల్.



సందేశం టైమ్స్:

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై సమష్టిగా పోరాడుతూ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారగోని పోరుషోత్తం, ప్రధానకార్యదర్శి తోకల అనిల్, జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ దీర్ పిలుపునిచ్చారు. ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ఛాంబర్స్ అఫ్ కామర్స్ హాలులో టీఎస్ జేయూ తొర్రూర్ డివిజన్ సమావేశం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ పంతం సురేందర్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు యూనియన్ చర్యలు తీసుకుంటోందని, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ లు జిల్లాలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించే విధంగా ఉద్యమించాలన్నారు. అదేవిధంగా నిరంతరం జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సామాజిక కార్యక్రమాలలో కూడా పాల్గొనాలని ఆయన సూచించారు. అనంతరం తొర్రూర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పానుగోత్ బాలాజీ,ఉపాధ్యక్షులుగా వేర్పుల మహేందర్, మంగళపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శులుగా ధర్మారపు యాకయ్య, జెల్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా తండ రవి, మునిగేటి గిరిధర్,కోశాధికారి శ్రీనివాస్ చారి, జిల్లా మీడియా ఇంచార్జి మిడతపల్లి సురేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ సభ్యులు పంతం విజేందర్, శ్యామ్, యాకయ్య, ప్రవీణ్, ఉపేందర్, పరశురాం, సతీష్ శ్రీనివాస్ గౌడ్, వినోద్ కుమార్, కృష్ణ , ప్రవీణ్ ఉపేందర్ పరశురాం సతీష్ యాకయ్య శ్రీనివాస్ ఉపేందర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో 'స్వేచ్ఛారథం' ప్రచార వాహనం ప్రారంభం

- వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించాలి: అదనపు కలెక్టర్ పాండు



సందేశం టైమ్స్:

వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మికుల హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'స్వేచ్ఛారథం' ప్రచార కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో ప్రచార వాహనాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పాండు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెట్టిచాకిరీకి గురైన బాధితులను గుర్తించి రక్షించడం, వారికి పునరావాసం కల్పించడం, అవసరమైన సహాయం అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. ప్రచార వాహనం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ కార్మికులకు వారి హక్కులు, ఫిర్యాదు విధానాలు, అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పిస్తుందని పేర్కొన్నారు.వెట్టిచాకిరీకి సంబంధించిన ఘటనలు గుర్తించినప్పుడు టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 080-69434343 ద్వారా సమాచారం అందించాలని అధికారులు ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎం. యాదయ్య, సహాయ కమిషనర్ డి. సాహితి, కార్మిక శాఖ అధికారులు ఎన్. ప్రవీణ్, ఆయేషా అఖీల్, డీఎస్పీ సత్తయ్య, పోలీసు శాఖ అధికారులు, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏహెచ్‌టీయూ), బాలల సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ) ప్రతినిధులు, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధులు, ఇతర స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక... డా. సత్యం శ్రీరంగం ఏకగ్రీవ ఎన్నిక



సందేశం టైమ్స్:

26 జిల్లాల ప్రతినిధుల సంపూర్ణ మద్దతుతో నూతన నాయకత్వం త్రోబాల్ అభివృద్ధికి నూతన కార్యవర్గం ఏర్పాటు " ఎరోస్ త్రోబాల్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డా. సత్యం శ్రీరంగం, ప్రధాన కార్యదర్శిగా చిత్ర శనాయి, కోశాధికారిగా భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరిశీలకుడిగా అమన్ శర్మ హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సముద్రాల వేణుగోపాలాచారి, సీనియర్ న్యాయవాది మోక్షజ్ఞ పాల్గొన్నారు. తెలంగాణలోని 26 జిల్లాలకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు సమావేశంలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తనపై విశ్వాసం ఉంచిన జిల్లా ప్రతినిధులు, సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో త్రోబాల్ క్రీడను అభివృద్ధి చేయడం, యువ క్రీడాకారులను ప్రోత్సహించడం, రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయడం తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 26 జిల్లాల ప్రతినిధులు, కృష్ణ రాజ్ పుత్, శ్రీరామోజు శివ కుమార్, ఓదెలు యాదవ్, వడ్డెన్న, రవి, అనిల్, వినీషా, అలేఖ్య తదితరులు హాజరయ్యారు.